



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

సోమవారం 16 ఫిబ్రవరి 2026


# పల్లెల్లో మళ్లీ ఎన్నికల సందడి

## ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల ప్రచారం జోరు



**కొండాపూర్ మెజర్ న్యూస్**

మునిసిపాలిటీ ఎన్నికలు ముగియగానే రెండు వారాల్లోపు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించే అవకాశముందని ప్రచారం జోరుగా సాగుతోంది. దీంతో పల్లెల్లో మళ్లీ ఎన్నికల వాతావరణం వేడెక్కింది. గ్రామాల్లో రాజకీయ చర్చలు మళ్లీ ఊపందుకున్నాయి.

**రిజర్వేషన్లపై లెక్కలు మార్పులుంటాయా?**

గత కేటాయింపులే కొనసాగుతాయా అన్న ఆసక్తి గతంలో ప్రకటించిన రిజర్వేషన్లే కొనసాగుతాయా? లేక మార్పులు ఉంటాయా? అనే దానిపై ఆశావాహులు లెక్కలు వేసుకుంటున్నారు.గతంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమల్లో ఉంది.ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఎస్సీ మహిళలకు

మిగతా 2 లో..

## మహాశివరాత్రి వేళ భక్తి వెల్లువ

శివనామ సంకీర్తనలతో మార్మోగిన ఆలయాలు
ఓం నమఃశివాయ నినాదాలతో కిక్కిరిసిన దేవాలయ ప్రాంగణాలు
హర హర మహాదేవ్ ధ్వనులతో ఆధ్యాత్మిక తరంగం
రాత్రంతా జాగరణం శివభక్తుల జపంతో కళకళలాడిన క్షేత్రాలు
లింగాభిషేకాలు రుద్రపారాయణాలతో భక్తిరసంలో మునిగిన పట్టణం
బిల్వదళార్చనలు, భజనలతో శివాలయాల్లో పర్వదిన సందడి
శివధ్యానం శివనామం ఆధ్యాత్మిక వాతావరణం అలుముకున్న దేవాలయాలు



2 లో..

## జలలింగ అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న

# ఆరోగ్యశాఖ మంత్రి



**సంగారెడ్డి మేజ న్యూస్ ప్రతినిధి....**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా ఫసల్ వాడి గ్రామంలోని శ్రీ జ్యోతిర్ వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో భారత దేశంలోని ఎంతో ప్రతిష్టాత్మకంగా 1008 నదులలో తీర్థజలాలను సేకరించి చేపట్టిన జలలింగ

మిగతా 2 లో..

## రాష్ట్ర ప్రభుత్వం తరపున వన దుర్గామాతకు పట్టు వస్త్రాలు:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్**

మహా శివరాత్రిని పురస్కరించుకొని వైభవంగా ప్రారంభమైన ఏడుపాయల జాతర ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం తరుపన వనదుర్గ మాతకు పట్టువస్త్రాలు సమర్పించిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ దంపతులు మూడు రోజుల పాటు జరిగే జాతరకు అన్ని ఏర్పాట్లు చేసిన దేవదాయ శాఖ సిసి నిఘా లో బందోబస్తూ ఏర్పాటు చేసిన పోలీసులు ప్రజలందరికి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ ఎమ్మెల్యే వెంట అదనపు కలెక్టర్ నగేష్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ , చంద్రశేఖర్ ,ఆలయ కార్యనిర్వహణాధికారి వీరేశం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వన దుర్గ మాత ని దర్శించుకున్న కలెక్టర్



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయాలలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు వనదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ మహా జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్, త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు. భక్తులందరూ మూడు రోజులు పాటు జరిగే జాతరలో ప్రశాంతంగా దర్శనాలు , ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు.అనంతరం ఉచిత మహిళా బస్సు ను కలెక్టర్ ప్రారంభించారు. అదనపు కలెక్టర్ నగేష్, దేవదాయ శాఖ సహాయ కమిషనర్ , చంద్రశేఖర్ ,ఆలయ కార్యనిర్వహణాధికారి వీరేశం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో మళ్లీ ఎన్నికల సందడి

(మొదటి పేజీ తరువాయి..)

కేటాయించబడ్డాయి. ఈసారి రెండు లేదా మూడు ఎంపీటీసీ స్థానాలు జనరల్ అయ్యే అవకాశముందన్న ప్రచారం వినిపిస్తోంది. రిజర్వేషన్ మార్పులపై అధికారిక ప్రకటన కోసం అభ్యర్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

కాంగ్రెస్ ఊపుడ అదే జోరులో ఎన్నికలేనా?

మునిసిపాలిటీల విజయం తర్వాత గ్రామాల్లో చురుకుదనం

ఇటీవల జరిగిన మునిసిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి మెజారిటీతో మున్సిపాలిటీలను కైవసం చేసుకోవడంతో అదే ఊపులో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. యువజన నాయకత్వంలో పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో చురుగ్గా పర్యటిస్తున్నారు.

12 స్థానాల్లో ఎన్నికల హడావిడి

మండల వ్యాప్తంగా ప్రచారం వేగం

మండల పరిధిలో 12 ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఆశావాహులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు దగ్గరవుతున్నారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చిన్నపాటి అభివృద్ధి పనులు సమావేశాలు, చర్చలు వీటితో గ్రామాల్లో ఎన్నికల హడావిడి స్పష్టంగా కనిపిస్తోంది.

మూడంచెల వ్యవస్థపై ఊహాగానాలు

ఎంపీపీ ఎన్నికల విధానంలో మార్పులా?

గతంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రకారం మండల మొత్తం ఎంపీపీ ఎన్నికలు జరిగాయి. ఈసారి యథావిధిగా కొనసాగుతాయా? లేక కొత్త మార్పులు ఉంటాయా? అనే చర్చలు సాగుతున్నాయి. ప్రభుత్వానికి మరో ఆలోచనలున్నాయన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

ఎప్పుడు ఎన్నికలు? ప్రక్రియ ఎప్పుడు మొదలు? ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు ప్రకటిస్తారు? నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుంది? అనే ప్రశ్నలు నాయకుల్లో ఉత్కంఠ రేపుతున్నాయి. తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ఆశావాహులు సిద్ధంగా ఉన్నారు.

# సొంత నిధులతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన కోనాపూర్ సంతోష్ రావు:

## - చలివేంద్రాన్ని రిబ్బెన కత్తిరించి ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

కొల్చారం సూర్యా మేజర్ న్యూస్...



ఏడుపాయల వన దుర్గ మాత జాతరకు వచ్చే భక్తులకు దాహార్తి తీర్చాలని బి ఆర్ఎస్ పార్టీ మండల యువత అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి చౌరస్తా టీ జంక్షన్ వద్ద ఏడుపాయల జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం కోనాపూర్ సంతోష్ రావు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మహాశివరాత్రిని పురస్కరించుకొని ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు యాబన్న గారి రవితేజ రెడ్డి లతో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు స్వామి ఆంజనేయులు మోతుకు మల్లేశం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఇంద్రసేనారెడ్డి ముత్యం ప్రవీణ్ కుమార్ వేమారెడ్డి గౌరీ శంకర్ సాయిని సిద్ధి రాములు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# భవాని శంకర, బసవ లింగేశ్వర ఆలయంలో భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

జిన్నారం మేజర్ న్యూస్:



బొల్లారం మున్సిపల్ పరిధిలోని కేబిఆర్ కాలనీ భవాని శంకర్ ఆలయం, బీరప్ప బస్తి బసవ లింగేశ్వర ఆలయంలో మహా శివరాత్రి వేడుకలను ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి వేడుకల నేపద్యంలో ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శివరాత్రి వేడుకల సందర్భంగా తెల్లవారుజామునుంచే పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి భవాని శంకరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేక పూజలు హోమాలు శివ నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు దద్దరిల్లిపోయాయి. ఎటు చూసినా ఆధ్యాత్మిక వాతావరణం వెలివెరిసింది. భక్తులు క్యూ లైన్ లలో వేచి ఉండి శివ పార్వతులను దర్శించుకున్నారు. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# మహాశివరాత్రి వేళ భక్తి వెల్లువ

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రాంతంలోని శివాలయాలు భక్తులతో కిక్కిరిశాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. "ఓం నమఃశివాయ", "హర హర మహాదేవ్" నినాదాలతో ఆలయ ప్రాంగణాలు మార్మోగగా భక్తి వాతావరణం అలుముకుంది. పూజారులు వేద మంత్రోచ్చారణల మధ్య మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, లింగాభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు

# జలలింగ అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న ఆరోగ్యశాఖ మంత్రి



(మొదటి పేజీ తరువాయి..)

అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యం లో చేపట్టిన గరక పూజ లో భాగంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా నదీ జలాలతో కూడిన బిందె ను తలపై పెట్టుకొని ఆమ్లయనం చుట్టూ తిరిగి జలలింగానికి అభిషేకించారు. అనంతరం జలలింగం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది శివ భక్తులు పాల్గొన్నారు.

# శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్

నిజాంపేట్ మండల పరిధిలోని బాచేపల్లి గ్రామంలో వెంకటాపురం ఉమా సంగమేశ్వర ఆలయంలో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా దేవాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం మహోత్సవం జరిగింది శివరాత్రి పురస్కరించుకొని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేసి తీర్థ ప్రసాదాల స్వీకరించి ఆ భగవంతుని ఆశీర్వాదం తీసుకున్నారు ఈ సందర్భంగా ఆలయ సభ్యులు మాట్లాడుతూ సోమవారం కుస్తీ పోటీలు అలాగే అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



### శివనామ స్మరణతో మార్మోగుతున్న పిటి

# వెంకటాపూర్ శివాలయం





**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని కుకునూరుపల్లి మండలం పిటి వెంకటాపూర్ గ్రామంలో వెలసిన పుణ్యక్షేత్రం భక్తుల కోరిన కోరికలను నెరవేరుస్తూ పునీతులుగా గావించిన శ్రీఉమా మహాదేవ స్వామి దేవాలయం,ఆదివారం మహాశివరాత్రి ఉత్సవాలు అందరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఉదయం 5:30 నుండి అఖండ దీపారాధనగుండా రోహణ పుణ్యావచనం కుంకుమార్చన శ్రీగణపతి పూజ శ్రీమంగళ గౌరీ పూజ నాగదేవత మహా దేవునికి రుద్రాభిషేకం వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ శివనామ స్మరణతో మార్మోగుతున్న ఆలయం వివిధ గ్రామాల నుండి వస్తున్న వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకొని భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఎక్కడా లేని విధంగా ఈ దేవాలయంలో లింగాన్ని బ్రహ్మసూత్ర లింగం అని కొలుస్తూ సహస్ర లింగాలు దర్శించుకున్న పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం, ఆలయ ఆవరణలో తీర్థ ప్రసాదాలు మరియు అన్నదాన వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డబ్బేట భాస్కర్ ఉప సర్పంచ్ కర్ణాకర్ వార్డు సభ్యులు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

హిందువుల పవిత్ర పర్వదినమైన మహాశివరాత్రి సందర్భంగా గ్రామాల్లోని శివాలయాలు శివనామస్మరంతో మార్మోగాయి. ఆదివారం మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలోని శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేణుగోపాలచార్యులు మాట్లాడుతూ తెల్లవారుజాము నుంచే భక్తులు బిల్వ దళాలు, పాలు, తేనె, కొబ్బరి నీరు తదితరాలతో శివలింగానికి అభిషేకం చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి పురస్కరించుకొని రాత్రంతా జాగరణ నిర్వహించి శివనామస్మరణ, భజనలు, హరినామ సంకీర్తనలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి ఆ పరమేశ్వరుని ఆశీస్సులు పొందేందుకు ప్రత్యేక పూజలు చేసి భక్తిశ్రద్ధలతో సాగిన ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో సృష్టించాయి. అనంతరం శివాలయం ముందు మొట్టమొదటిసారిగా అఖండ దీపం వెలిగించడం జరిగిందన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### -సిద్దిపేట రూరల్ సీఐ శ్రీనివాస్

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**




మత్తుకు బానిసలైతే జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రాజేష్ హాజరై గ్రామ ప్రజలకు, యువతకు కీలక సూచనలు చేశారు. మెడికల్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ మంద బాబు మాట్లాడుతూ, డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలను వివరించారు. మోటివేషన్ స్పీకర్ మంద జనార్ధన్ మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణా, వినియోగంపై పోలీసులు ఉక్కుపాదం మోపుతారని, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే తెలపాలని రూరల్ ఎస్సై రాజేష్ గ్రామస్థులను కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. అనంతరం “డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మిద్దాం“ అంటూ అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లతవెంకట్, న్యాయవాది ఆర్. శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గడ్డం తిరుపతి రెడ్డి,అంబేద్కర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.స్వామి, ప్రధాన కార్యదర్శి ఆర్.యాదగిరి, కోశాధికారి జ్యోతిబా, ప్రతినిధులు బి.రవి, కె.స్వామి, ఆర్. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా 33వ వార్డులో భోగ్ బండార్ కార్యక్రమం కౌన్సిలర్ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో రాకేష్ నాయక్ నిర్వహణలో ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి పుర వీధుల గుండా సేవాలాల్ జయంతి ర్యాలీ నిర్వహించి అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నాగరాజు కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిలువ గుట్టజాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

**కొండాపూర్ మేజర్ న్యూస్**



మండల పరిధిలోని గంగారం గ్రామ శివారులో ఉన్న సిలువగుట్ట పరిశుద్ధ ఆత్మ దేవుడు ఏసుప్రభు జాతర ఉత్సవాలు శని, ఆదివారాల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు కులమతాలకు అతీతంగా పెద్దఎత్తున హాజరై భాగవతం, ఆరాధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.గ్రామ సర్పంచ్ చిలకమర్రి సరితఅశోక్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేయగా, గుట్టపైకి వెళ్లే రహదారిపై ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా నీరు చల్లి ధూళి దుమ్ము లేకుండా త్రాగునీటి సౌకర్యం సద్దాం హుస్సేన్ కల్పించారు. ఐమాక్స్ లైట్లను మాజీ ఉపసర్పంచ్ నర్సింలు, హరిదాస్ పూర్ మాజీ సర్పంచ్ నర్సింలు లైట్లు ఏర్పాటు చేశారు.గ్రామస్తులు, సంఘ సభ్యులు పది రోజులుగా శ్రమించి రహదారి, ఇతర ఏర్పాట్లు చేసి జాతరను విజయవంతం చేశారు. కులమతాలకు అతీతంగా భక్తులు దేవుణ్ణి ఆరాధిస్తూ సిలువగుట్ట జాతరను ఘనంగా జరిపారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి మండలం కలబ్ గూర్ గ్రామంలో వెలసిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. దక్షిణ కాశీగా పేరుగాంచిన ఈ దేవాలయంలో ఉదయం సుప్రభాతం స్వామి వారికి అభిషేకం బిల్వార్చన మొదలగు కార్యక్రమాలు వేదొక్తంగా ఆలయ పురోహితులు నిర్వహించారు. మహాశివరాత్రి పురస్కరించుకొని వేలాది భక్తులు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దర్శనం చేసుకొని తరించారు. గ్రామ సర్పంచ్ సాయి కుమార్ ఆధ్వర్యంలో పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఓజల మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ ద్వితీయవార్షికోత్సవం..

- పెద్ద పట్నాలు సమర్పించిన భక్తులు

సందడి నెలకొన్న ఆలయ వాతావరణం...

200 ఏళ్ల చరిత్ర ఉన్న ఆలయాలు....

- ఆకట్టుకున్న అగ్ని గుండాలు మల్లన్న ఒగ్గు కథలు...

ఓజల మల్లికార్జున స్వామి డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణ...



**దుబ్బాక మేజర్ న్యూస్....**

దుబ్బాక మండల పరిధిలో 200 ఏళ్ల చరిత్ర ఉన్న పెద్దగుండ వెల్లి తిమ్మాపూర్ అప్పనపల్లి గ్రామాల సరిహద్దు అటవీ ప్రాంతంలోని వెలసిన రేణుక



ఎల్లమ్మ ఓజల మల్లికార్జున స్వామికి ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది.భక్తులు పట్నాలు వేసి ఘనంగా మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవ వేడుకతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.మహాశివ రాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆదివారం తెల్లవారు జామున మండల పరిధిలోని పెద్దగుండవెల్లి, తిమ్మాపూర్ పద్మనాభునిపల్లి తొర్నాల,అప్పనపల్లి హాసన్ మీరాపూర్ గ్రామ ప్రజలు వాగులో ( గుండంలో) స్నానాలు ఆచరించి ఆలయ ప్రాంగణంలో ఒగ్గు కళాకారులతో పట్నాలు వేయించారు. అనంతరం మల్లన్న స్వామికి రేణుక ఎల్లమ్మకి నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ పరిరక్షణ కమిటీ సభ్యులు మాట్లాడారు. 200 ఏళ్ళ చరిత్ర ఉన్న ఈ ఆలయాన్ని పురావస్తు శాఖ అధికారులు ఆనవాళ్లు గుర్తించాలన్నారు.ఏళ్ళ చరిత్ర ఉన్న ఈ ఆలయానికి భక్తులు ప్రతి శ్రావణ మాసం వచ్చి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకుంటే సకల సౌభాగ్యలు కలుగుతాయన్నారు. ఈ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి సౌకర్యాన్ని విద్యుత్ ఏర్పాటు చేసి ఆలయాన్ని దాతలు గ్రామస్తుల సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రతి యేటా ఈ ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని వెల్లడించారు. సాయంకాలం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అగ్ని గుండాల ఏర్పాటు ఒగ్గు కళాకారుల కథలు భక్తులను ఆకట్టుకున్నాయి. అన్న ప్రసాద అనంతరం మహాశివుడికి ఉపవాసం ఉన్న భక్తులకు పండ్లను కమిటీ సభ్యులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో

డెవలప్మెంట్ కమిటీ సభ్యులు నక్కల దామోదర్ రెడ్డి,పంజా సత్యనారాయణ సద్ది రాజిరెడ్డి పోషాద్రి, పరికి రవి గౌడ్ చిర్ర లావణ్య యాదగిరి అప్పనపల్లి కొండి రాజిరెడ్డి చిన్ని సంజీవరెడ్డి చిర్ర తిరుపతి సద్ది మహిపాల్ రెడ్డి, కొండ్ర యాదగిరి కొర్ల మల్లేశం రుద్రారం లింగం తీపిరెడ్డి రంగారెడ్డి ఒగ్గు కళాకారులు వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గట్టు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మండలంలోని కొండాపూర్ గ్రామంలో గల శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 5 గంటలకు స్వామి వారి మేలుకొలుపు, 6 గంటలకు స్వామివారికి రుద్రాభిషేకం మంగళహారతి మహా ప్రసాదం వితరణ చేపట్టారు. రాత్రి బంది ఉప్పలయ్య కళాబృందం చే ఒగ్గు కథ ప్రదర్శించారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాల అభిషేకం వీరశైవ జంగము అర్చకులచే నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యల తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతరకు వచ్చే భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. మంచినీరు వైద్య సదుపాయం రవాణా సౌకర్యం తోపాటు భక్తులకు ఎలాంటి లోటు సౌకర్యాలు లేకుండా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ భీమగోని సాగర్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ బ్రహ్మోత్సవాలు ఈనెల 19వ తేదీ వరకు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు అన్ని గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రగా వెళ్లి కేతకి సంగమేశ్వరుడిని దర్శించుకున్నశివస్వాములు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం నాడు సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని సిరూర్ గ్రామానికి చెందిన ఉదయ్,,అశోక్,హరీష్,శివ, శ్రావణ్ తదితర శివమాల ధరించి స్వాములు గురు స్వామి ప్రకాష్ రాయికోడ్ మండల బిఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సిరూర్ గ్రామం నుండి ఝూరసంఘం వరకు శివ నామస్మరణతో పాదయాత్ర చేసుకుంటూ వెళ్లి కేతకి సంగమేశ్వరస్వామిని దర్శించుకుని ఇరుముడిని సమర్పించారు.

# శివరాత్రి పురస్కరించుకొని మార్కుకులో ఓం నమశ్శివాయ!!

**మర్కుకు మేజర్ న్యూస్:**



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మర్కుక్ శివాలయం లో ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం సాయంత్రం 5 గంటలకు దీపోత్సవం, రాత్రి 9 గంటల నుంచి భజన, జాగరణ. 16-02-2026 సోమవారం ఉదయం 9 గంటలకు శివ లింగానికి అన్నాభిషేకము అనంతరం 11 గంటలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడుతుంది. అని పురాహితులు తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు ఉపసర్పంచ్ సాయిని మహేష్,కరుణాకర్ రెడ్డి,రాంరెడ్డి సుధాకర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,మోహన్ రెడ్డి, రాజు, నాగిరెడ్డి, పురోహితులు కార్తీక్ శర్మ, శ్యామ్ శర్మ తదితరులు పాల్గొన్నారు

# స్టార్టర్లు ధ్వంసం చేసి కేబుల్ వైర్ చోరీ.....

**మద్దూరు/మేజర్ న్యూస్....**

వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ స్టార్టర్ లను ధ్వంసం చేసి కేబుల్ వైర్ ఎత్తుకెళ్లిన సంఘటన మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వంగపల్లి యాదగిరి అనే రైతు వ్యవసాయ భాయ్ వద్ద రెండు స్టార్టర్ లను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడమే కాకుండా స్టార్టర్ నుండి బోరుబావిలకు వెళ్లే కేబుల్ వైర్ ను ఎత్తుకెళ్లారు. అదేవిధంగా తన పక్క భావి అయిన తుమ్మలపల్లి బిక్షపతి అనే రైతు యొక్క బోరు బావి కేబుల్ వైర్ ను ఎత్తుకెళ్లారు. ఒకే రోజు రెండుచోట్ల దొంగతనాలు జరగడంతో రైతులు భయాందోళనలు చెందుతున్నారు. ఈ ఘటనపై బాధిత రైతులు స్థానిక మద్దూర్ పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఫిర్యాదు చేశారు.



# సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

## చిత్రపటానికి పాలాభిషేకం, ఊరేగింపుతో జయంతి వేడుకలు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

సేవాలాల్287వ జయంతి సందర్భంగా శివన్న గూడెం గ్రామంలో సేవాలాల్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, పురవీధుల్లో ఘనంగా ఊరేగింపుగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో శ్రద్ధాభక్తులతో జరిపారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి ఉపవాస దీక్షలో ఉన్న భక్తులకు సర్పంచ్ వినోద్ నాయక్ పండ్లు పంపిణీ చేశారు. సర్పంచ్ వినోద్ మాట్లాడుతూ గ్రామంలో సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని, గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో పాటు సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి

# ఘనంగా ఎడ్ల బండ్ల ఊరేగింపు..



**మార్కుక్ మేజర్ న్యూస్:**

-మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని నరసన్నపేటచేబర్తి గ్రామ మధ్యలో వెలసిన మల్లన్న స్వామి వార్షిక ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు కార్యక్రమంలో నిర్వహించిన బండ్ల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు అలంకరించిన ఎడ్ల బండిలో మల్లన్న స్వామి చిత్రపటాలను ప్రతిష్ఠించి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. డప్పుల వాయిద్యాలు, భక్తి గీతాల నడుమ సాగిన ఈ ఊరేగింపులో మహిళలు బోనాలు, కుంకుమార్చనలు సమర్పించి స్వామివారిని ప్రార్థించారు. గ్రామంలోని యువత, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ వీధులు మామిడి తొరణాలు, రంగవల్లులతో అలంకరించగా,నేడు మల్లన్న పరిణయం, అగ్నిగుండాల తొక్కడం వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన పూజారి నీరుగంటి బాలయ్య తెలిపారు. శాంతి భద్రతల కోసం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామచంద్రం, సర్పంచ్ బాల్ నర్సయ్య, ఉపసర్పంచ్ రాంరెడ్డి, వార్డు సభ్యులు మహిపాల్ రెడ్డి, రాజిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జస్వంత్ రెడ్డి, రామ్ రెడ్డి నర్సింలు, భూకల మల్లేశం, పర్వతాలు, కనకయ్య, బాలయ్య, వెంకటేష్, యాదవ్ సంఘశీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ గ్రామాన శివరాత్రి వేడుకలు..

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో శివరాత్రి పర్వదిన సందర్భంగా ఆదివారం శివాలయాలు శివనామ స్మరణంతో మార్మోగాయి. ఖాత గ్రామ శివారులోని మహాదేవుని గుట్టపై జాతరలో చుట్టుపక్కల మండలాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బద్దిపడగ రాజరాజేశ్వర స్వామి, నర్మెట, పాలమాకుల పురాతన శివాలయంలో భక్తులు చెల్లించుకున్నారు. గట్ల మల్యాల బ్రహ్మంగారి దేవాలయం వద్ద భక్తులు శివరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. వివిధ గ్రామాల్లో శివ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలను సేకరించారు..



# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు.

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట మండల వ్యాప్తంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి వేడుకలు గిరిజం తండాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. రామాయంపేట మండల పరిధిలోని దామరచెరువు తండాలో సేవలాల్ మహారాజ్ ఆలయం వద్ద గిరిజనులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బోగ్ బండారు కార్యక్రమం చేపట్టి, మహిళలు భక్తి గీతాలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు. సేవాలాల్ చూపిన బాటలో నడిచి భక్తి మార్గంలో వెళ్తామని గిరిజనులు తెలిపారు.





# సంతు సేవాలాల్ జయంతి వేడుకలు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా శివన్నగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు, పురుషులు, గ్రామ పెద్దలు, యువకులు భారీ సౌండ్ డీజె లతో గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. భోగి బండారు కార్యక్రమం నిర్వహించి, ఉపవాసం ఉన్న భక్తులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పూజారి, గ్రామ నాయక్, కరోబార్, మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు మరియు గ్రామ యువత పెద్దఎత్తున పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**మేజర్ న్యూస్ పుల్కల్;**



ఉమ్మడి మండలంలోని చౌటకూర్ మండల పరిధిలోని బొమ్మరెడ్డి గూడెంలో ఆదివారం నాడు బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలను భవాని మాత సేవాలాల్ మందిరం వద్ద గ్రామస్తుల సమక్షంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఆలయం వద్ద మహా బోగ్ బండర్, భజన, గిరిజన సాంస్కృతిక సాంప్రదాయ నృత్యాలు, రక్తదాన శిబిరం నిర్వహించచరు ఈ కార్యక్రమం లో గ్రామస్థులందరు, పాల్గొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట మండలం నందికంది గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం సుప్రభాతం స్వామి వారికి అభిషేకం బిల్వార్చన మొదలగు కార్యక్రమాలు వేదొక్తంగా ఆలయ పురోహితులు నిర్వహించారు. మహాశివరాత్రి పురస్కరించుకొని వేలాది భక్తులు శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనం చేసుకొని తరించారు. గ్రామ సర్పంచ్ స్రవంతి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆలయాల్లో భక్తుల సందడి.....





**మద్దూరు/మేజర్ న్యూస్....**

నేడు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. బెక్కల్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అభిషేకాలు అర్చనలు చేపట్టారు. రేబర్తి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామలింగేశ్వర స్వామికి గ్రామానికి చెందిన గజ్జల అనిల్ రెడ్డి కళావతి దంపతులు స్వామి వారికి మకర తోరణం చేయించి మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామి వారికి సమర్పించారు. మద్దూరు మండల కేంద్రంలోని రామాలయంలో అర్చకులు పానుగంటి తిరుపతయ్య వైదిక నిర్వహణలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అంతముందు శివునికి అభిషేకాలు పాలాభిషేకం జనాభిషేకం మంత్రపుష్పం పుష్పార్చన లు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బెక్కల్ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు సిద్దాపురం శివప్ప, మద్దూర్ గ్రామ సర్పంచ్ దామెర మల్లేశం, రేబర్తి గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ చల్ల శరత్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము, ఆయా గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక పట్టణంలోని నూతన కౌన్సిలర్లను సన్మానించిన..దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

**దుబ్బాక మేజర్ న్యూస్....**



దుబ్బాక మున్సిపల్ పరిధిలోని పట్టణ కేంద్రంలో 14 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు తునికి సురేష్,15 వ వార్డు అనంతుల భాగ్యమ్మ శ్రీనివాస్ 18 వ వార్డు శ్రీరామ్ సరస్వతి నరేందర్, 20 వార్డు అయిరెని అఖిల సాయితేజ గౌడ్ గార్ల ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ప్రజల ఆశయాలకు అనుగుణంగా నూతన కౌన్సిలర్లు సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి తొగుట మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి జిల్లా నాయకులు మల్లుగారి రామచంద్ర రెడ్డి సిరిసిల్ల నరేష్,సాయి కుమార్ పోగుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి శుభాకాంక్షలు

## 13వ వార్డు కౌన్సిలర్ చెలిమెల కుమ్మరి రాములు

తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని 13వ వార్డు కౌన్సిలర్ వార్డు ప్రజలకు ప్రతి మహిళలకు, పురుషులకు, యూత్ సభ్యులకు మరియు సూర్య నగర్ కాలనీ, భగత్ సింగ్ యూత్ సభ్యులకు ధన్యవాదాలు ,ప్రత్యేక శుభాకాంక్షలు మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని నన్ను గెలిపించుకున్న వార్డు ప్రజలకు మరియు నా వార్డు యువకులు, ప్రతి మహిళా అందరికీ పేరుపేరునా శిరస్సు వంచి మహాశివరాత్రి సందర్భంగా నేను అందుబాటులో లేనప్పటికీ కూడా మీకోసం మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను,

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**



ఈనెల 10వ తేదీ నుండి కనిపించకుండా పోయిన వ్యక్తి శవమై కనిపించిన సంఘటన మండల పరిధిలోని ఇరుకోడు గ్రామ శివారులో చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం.... ఇరుకోడు గ్రామానికి చెందిన సాయికుమార్ (39) ప్రయివేటు జాబ్ చేస్తూ భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో, నూతనంగా గ్రామంలో ఇల్లు నిర్మించుకుంటున్నాడన్నారు. ఈ తరుణంలో నిర్మాణానికి సంబం ధించి ఖర్చులతో పాటు, పాత అప్పుల విషయంలో ఇబ్బంది పడుతూ మానసికంగా పదే పదే కుంగిపోయి, ఈనెల 10న ఇంట్లో నుండి వెళ్లి పోయాడని, కుటుంబ సభ్యులు అదే రోజు మిస్సింగ్ కంప్లైంట్ ఇవ్వడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తుండగా, ఆదివారం గ్రామ శివారులో ఒక చెట్టుకు సాయి కుమార్ ఉరి వేసుకుని ఉన్న విషయాన్ని గ్రామస్తులు తెలపడంతో అక్కడకు వెళ్లి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహం వద్ద నుండి దుర్వాసన రావడంతో ఇంట్లో నుండి వెళ్లిన రోజే ఉరి వేసుకుని ఉంటాడని ఎస్ఐ తెలిపారు. మృతిడి తల్లి లలిత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్...**



మెదక్ జిల్లా కొల్చారం మండలంలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు సమాజ శ్రేయస్సుకోసం చూపించిన మార్గం ఆదర్శనీయం.అన్యాయాన్ని ఎదిరించాలి సమాజంలో సమానత్వం రావాలనేది సేవాలాల్ మహారాజ్ ఆశయమని అందుకు అనుగుణంగా అందరం పనిచేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. కొల్చారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆదివారం వస్త్రం తండా సర్పంచ్ మాలావత్ వినోద్ నాయక్ అధ్యక్షతన ఆదివారం సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు యాబన్న గారి రవితేజ రెడ్డి మండల బి ఆర్ ఎస్ పార్టీ యువత అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు సర్పంచులు మోతుకు మల్లేష్ విజయ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంద్రసేనారెడ్డి ప్రవీణ్ కుమార్ వేమారెడ్డి ధనరాజ్ సీతారాం తండా సర్పంచ్ ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు

## సొంత నిధులతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన కోనాపూర్ సంతోష్ రావు:

**కొల్చారం సూర్యా మేజర్ న్యూస్...**

ఏడుపాయల వన దుర్గ మాత జాతరకు వచ్చే భక్తులకు దాహార్తి తీర్చాలని బి ఆర్ఎస్ పార్టీ మండల యువత అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి చౌరస్తా టీ జంక్షన్ వద్ద ఏడుపాయల జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం కోనాపూర్ సంతోష్ రావు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మహాశివరాత్రిని పురస్కరించుకొని ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు యాబన్న గారి రవితేజ రెడ్డి లతో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు స్వామి ఆంజనేయులు మోతుకు మల్లేశం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఇంద్రసేనారెడ్డి ముత్యం ప్రవీణ్ కుమార్ వేమారెడ్డి గౌరీ శంకర్ సాయిని సిద్ధి రాములు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ షెడ్లు, గోదాంల మోత టౌన్ ప్లానింగ్ ఎక్కడ?

▶▶ జనావాసాల మధ్య యథేచ్ఛ నిర్మాణాలు అధికారుల మౌనం వెనుక ఏముంది? ▶▶ కూకట్‌పల్లిలో అక్రమాల రాజ్యం నియంత్రణ యంత్రాంగం ఎక్కడ? ▶▶ గోపాల్ రావు నగర్‌లో గుట్టుచప్పుడు కాకుండా నిర్మాణాలు ▶▶ ఫిర్యాదులు పెరుగుతున్నా స్పందన శూన్యం ▶▶ అగ్ని ప్రమాదాల ముప్పుపై నిపుణుల హెచ్చరిక



కూకట్‌పల్లి సర్కిల్‌లో అక్రమ షెడ్లు, గోదాంల నిర్మాణాలు ఆందోళనకరంగా పెరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నివాస ప్రాంతాల మధ్య భారీ నిర్మాణాలు కళ్లెదుటే సాగుతున్నా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నివాస భవనాలకు జీ ప్లస్ టూ లేదా జీ ప్లస్ ఫైవ్ వరకు మాత్రమే అనుమతులు జారీ చేసే వ్యవస్థ, అదే ప్రాంతాల్లో భారీ షెడ్లు ఎలా పెరుగుతున్నాయి? అనుమతుల్లేకుండానే నిర్మాణాలు జరుగుతున్నాయంటే తనిఖీలు ఎక్కడ? చర్యలు ఎందుకు కనిపించడం లేదు? అన్న ప్రశ్నలు స్థానికుల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.

అనుమతుల్లేకుండా భారీ నిర్మాణాలు బాధ్యత ఎవరిది? నివాస ప్రాంతాల్లో వాణిజ్య వినియోగానికి సంబంధించిన భారీ నిర్మాణాలకు ప్రత్యేక అనుమతులు, భద్రతా ప్రమాణాలు తప్పనిసరి. అయినప్పటికీ అనుమతుల వివరాలు స్పష్టంగా తెలియజేయకుండా పనులు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. నియంత్రణలో ఉండాల్సిన యంత్రాంగం ఎందుకు మౌనం వహిస్తోంది? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

కూకట్‌పల్లిలో అక్రమాల రాజ్యం నియంత్రణ యంత్రాంగం ఎక్కడ?

నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్మాణాలు సాగుతున్నాయన్న ఫిర్యాదులు ఉన్నప్పటికీ, అధికారుల నుంచి గట్టి చర్యలు లేకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం తన బాధ్యతను విస్మరిస్తోందా? అన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

గోపాల్ రావు నగర్‌లో గుట్టుచప్పుడు కాకుండా నిర్మాణాలు

కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని గోపాల్ రావు నగర్‌లో నివాస ఇళ్ల మధ్యనే పెద్ద ఎత్తున షెడ్లు, గోదాంల నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతుల వివరాలు వెల్లడించకుండా నిర్మాణాలు వేగంగా సాగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది.

ఫిర్యాదులు పెరుగుతున్నా స్పందన శూన్యం

స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం ఆగ్రహానికి దారితీస్తోంది. తనిఖీలు జరగకపోవడం, నోటీసులు జారీ కాకపోవడం వెనుక కారణాలేమిటి? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

అగ్ని ప్రమాదాల ముప్పుపై నిపుణుల హెచ్చరిక

జనావాసాల మధ్య గోదాంలు, షెడ్ల వినియోగం అగ్ని ప్రమాదాలకు దారితీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అగ్నిమాపక అనుమతులు, అత్యవసర మార్గాలు, సరైన రహదారి వెడల్పు, పార్కింగ్ సదుపాయాలు వంటి భద్రతా ప్రమాణాలు లేకుండా నిర్మాణాలు సాగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.

రేపు ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు? అధికారులు? నిర్మాణదారులు? లేక నిరపరాధ నివాసితులే మూల్యం చెల్లించాలా? అన్న ప్రశ్నలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యమా? లేక మరేదైనా? నిర్మాణాలు బహిరంగంగానే కొనసాగుతున్నా అధికారుల నుంచి చర్యలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారుల నిర్లక్ష్యమా? లేక అక్రమాలకు మద్దతా? అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తక్షణ దర్యాప్తు డిమాండ్ అక్రమ నిర్మాణాలపై తక్షణ దర్యాప్తు జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరిగే ముందే నిర్మాణాలను నిలిపివేయాలని కోరుతున్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆలయ దర్శనాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కూకట్‌పల్లి శివాలయంలో నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలు, అర్చనల్లో పాల్గొని భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం బాలానగర్‌లోని భ్రమరాంబ మల్లికార్జున దేవాలయాన్ని దర్శించుకున్నారు.

అలాగే ఫతేనగర్ డివిజన్, కెపిహెచ్‌బి డివిజన్, ఆల్విన్ కాలనీ డివిజన్‌లలోని పలు శివాలయాలను సందర్శించి దేవాలయ కమిటీ సభ్యులతో, భక్తులతో ముచ్చటించారు.

## మహాశివరాత్రి పర్వదినం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రేమ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గం భారత్ నగర్ కాలనీలోని శ్రీ హరిహరక్షేత్ర దేవస్థానంలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

దేవస్థానం చైర్మన్ నాగిరెడ్డి ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, పోలెబోయిన శ్రీనివాస్, బందిరెడ్డి గోపి పాల్గొన్నారు. గుడి కమిటీ సభ్యులు బిక్షపతి గౌడ్, వెంకటపతి రాజు, సత్యనారాయణ, నాగేంద్ర కుమార్, మన్నెమ్మ, వర్రె నాగరాజు తదితరులు హాజరయ్యారు.

## కూకట్‌పల్లి టౌన్ ప్లానింగ్‌పై ప్రజల ఆగ్రహం ఉద్ధృతం

▶▶ కూకట్‌పల్లిలో 'మార్టిగేజ్ దందా' బహిర్గతమా? ▶▶ రిలీజ్ కాగానే అక్రమ అంతస్తుల వరద! ▶▶ మార్టిగేజ్ రిలీజ్ అక్రమాలకు కవచమా?
▶▶ టాస్క్ ఫోర్స్ ఎక్కడ? చర్యలు ఎందుకు శూన్యం?
▶▶ కమిషనర్ సార్ అక్రమాల రాజ్యానికి అడ్డుకట్ట ఎప్పుడు?



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్‌పల్లి జోన్‌లో టౌన్ ప్లానింగ్ వ్యవస్థపై ప్రజల ఆగ్రహం రోజురోజుకూ ఉద్ధృతమవుతోంది. మార్టిగేజ్ రిలీజ్ అనంతరం అక్రమ నిర్మాణాలు బహిరంగంగానే కొనసాగుతున్నాయన్న ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్ తదితర ప్రాంతాల్లో మార్టిగేజ్ రిలీజ్ కాగానే అదనపు అంతస్తుల నిర్మాణాలు వేగం పుంజుకుంటున్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. "నిబంధనలు ఉన్నాయా? లేక అక్రమాలకు అనుమతులా?" అని నివాసితులు ప్రశ్నిస్తున్నారు. ఫిర్యాదులు చేసినా ఫలితం లేదా? అక్రమ నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదులు అందజేసినా, కఠిన చర్యలు కనిపించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. "నోటీసులు, తనిఖీలు అన్నీ కేవలం నాటకాలేనా?" అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మార్టిగేజ్ రిలీజ్‌పై అనుమానాలు గట్టిపడుతున్నాయి మార్టిగేజ్ రిలీజ్ అనంతరం అక్రమ అంతస్తుల నిర్మాణాలు పెరగడం యాదృచ్ఛికం కాదని పౌర వర్గాలు ఆరోపిస్తున్నాయి. "రిలీజ్ కాగానే ఫ్లోర్లు పెరగడం ఎలా సాధ్యం?" అని ప్రశ్నిస్తున్నారు. టాస్క్ ఫోర్స్ ఎందుకు మౌనం? అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ ఉన్నప్పటికీ, గ్రౌండ్ స్థాయిలో ఫలితాలు కనిపించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "టాస్క్ ఫోర్స్ చర్యలు కాగితాలకే పరిమితమయ్యాయా?" అన్న చర్చలు జోన్ అంతటా వినిపిస్తున్నాయి. నిరసనలకు సిద్ధమవుతున్న ప్రజలుపౌర సంఘాలు హెచ్చరిస్తూ, అక్రమ నిర్మాణాలపై తక్షణ కూల్చివేతలుమార్టిగేజ్ రిలీజ్‌లపై సమగ్ర ఆడిట్‌బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాయి. "ఇంకా నిర్లక్ష్యం కొనసాగితే పెద్ద ఎత్తున నిరసనలు తప్పవు" అని స్పష్టం చేస్తున్నాయి. కూకట్‌పల్లి జోన్‌లో టౌన్ ప్లానింగ్ వ్యవస్థపై ముసురుకుంటున్న ఈ వివాదానికి అధికారులు ఎలాంటి ముగింపు పలుకుతారు? ప్రజల ఆగ్రహాన్ని చల్లార్చే చర్యలు ఎప్పుడు చేపడతారన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.





మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా కర్మన్ఘాట్ గ్రామంలోని శ్రీ భవాని సమేత నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో టెంపుల్ చైర్మన్ లక్ష్మయ్య, మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, మాజీ వార్డ్ మెంబర్ శివా గౌడ్, మాజీ ఏరియా కమిటీ జగదీష్ గౌడ్, శ్రీశైలం, పురుషోత్తం,మహేష్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

## మణికొండలో పరమ శివుని లింగోద్భవ కథ




మణికొండ,మేజర్ న్యూస్ : శ్రీ గాయత్రి బ్రాహ్మణ ఐక్య వేదిక మణికొండ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ ఉమా కాశీ విశ్వనాథ ఆలయం భాగ్యనగర కాలనీ మణికొండ ప్రాంగణంలో డాఅనంత లక్ష్మి గారిచే శివ పంచాక్షరి మంత్ర మహిమ, పరమ శివుని లింగోద్భవ కథ మరియు అమ్మవారికి అభిషేకం ప్రాముఖ్యత అంశాల పై ఆధ్యాత్మిక ప్రవచనాలు మరియు వాటిపై సందేహాల నివృత్తి కార్యక్రమం, మరుచటి రొజు శ్రీ గాయత్రి బ్రాహ్మణ ఐక్య వేదిక సభ్యులైన సుబ్రహ్మణ్యం, శ్రీకృష్ణ, ముకేష్ గార్లచే భక్తి గీతాలాపన కార్యక్రమాలు జరిగాయి . సుమారు 200 మంది భక్తులు పాల్గొన్న ఈ కార్యక్రమాల లో శ్రీ గాయత్రి బ్రాహ్మణ ఐక్యత వేదిక కార్య నిర్వాహక సభ్యులు శ్రీ బి వి నరసింహా మూర్తి, ముక్తేశ్వర రావు, శశికిరణ్, ఫణీంద్ర, సుబ్రహ్మణ్యం,జ్యోతి,శ్రీ శ్రీ శ్రీ ఉమా కాశీ విశ్వనాథుని ఆలయం కమిటీ సభ్యులు శ్రీ వెంకటేష్ రెడ్డి,దేవరాజుల నాయుడు, ప్రభాకర రెడ్డి,శ్రీనివాస రావు. శ్రీ కృష్ణ కుమార్, రాజలింగం,జి వి వి ప్రసాద్ మరియు ఆలయ అర్చకులు శ్రీ విశ్వనాథ శర్మ పాల్గొన్నారు.

## సంత్ సేవలాల్ 287వ జయంతి వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సంత్ సేవలాల్ 287వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అమృత్ నగర్ తండాలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని సంత్ సేవలాల్ సేవలను స్మరించారు.

ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి. నాగిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, బుచ్చిబాబు, వెంకటేష్ యాదవ్, అరుణ్ గౌడ్ పాల్గొన్నారు.కార్యక్రమ నిర్వాహకులుగా నెనావత్ మోహన్ నాయక్, నెనావత్ మోతియా నాయక్, వర్త్యావత్ హనుమంతు నాయక్, మూడవత్ రెడ్యా నాయక్ వ్యవహరించారు.సంత్ సేవలాల్ బంజారా సమాజానికి అందించిన మార్గదర్శకత్వం, సామాజిక చైతన్యం పై ప్రసంగాలు జరిగాయి. పాల్గొన్నవారు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఆదివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ లో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



### కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని

# ఏడుపాయల అభివృద్ధి...

- భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేయాలి
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి
- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ శివాణి దంపతులు...



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏడుపాయల అభివృద్ధి కోట్లది రూపాయలు మంజూరు చేయించి జాతరకు వచ్చే భక్తులకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. ఆదివారం మహా శివరాత్రి సందర్భంగా ఏడుపాయలకు చేరుకున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ శివాణి దంపతులకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రోహిత్ రావ్ శివాణి దంపతులు వన దుర్గామాతకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు ఎమ్మెల్యే రోహిత్ రావ్ శివాణి దంపతులకు శాలువా కప్పి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏడుపాయలను అభివృద్ధి చేసేందుకు గాను సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేశారని అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులపాటు జరుగుతున్న జాతరకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రానున్నందున భక్తులకు అవసరమైన వసతులు కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. జాతరలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు సేవలు అందించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ ఆలయ ఈఓ వీరేశం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి పల్లి ఆంజనేయులు గౌడ్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మల్లప్ప జిల్లా నాయకులు ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంతప్ప మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, ఆలయ సిబ్బంది, ఆలయ పూజారులు, పాపన్నపేట కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట పట్టణంలో మహా శివరాత్రి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహాశివరాత్రి పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే పట్టణంలోని శివాలయాల వద్ద భక్తులు భారీగా తరలివచ్చి శివయ్య దర్శనం కోసం క్యూలైన్లలో నిలబడ్డారు. ఆలయ ప్రాంగణాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ఆలయాల్లో రుద్రాభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, భజనలు, జాగరణ కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక వాతావరణంలో ముంచెత్తాయి. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు రోజు పొడవునా శివనామస్మరణలో పాల్గొన్నారు. సాయంత్రం దర్శనానంతరం భక్తులు ఉపవాస దీక్షలు విరమించి ప్రసాదాలు స్వీకరించారు. పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయం(సీతయ్య గుడి,) నగేశ్వర స్వామి దేవాలయం, శాంతమ్మ గుడి, అయ్యప్ప స్వామి దేవాలయం సహా పరిసర గ్రామాల శివాలయాలు విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించబడ్డాయి. ప్రత్యేక లైటింగ్, పుష్పాలంకరణలు భక్తులను ఆకట్టుకున్నాయి. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం మీద రామాయంపేటలో మహాశివరాత్రి వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి.

# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు.

**పెద్ద శంకరంపేట. మేజర్ న్యూస్**



పెద్ద శంకరంపేట లోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆదివారం బంజారా సేవాలాల్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు బో గ్ భండార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జముల నాయక్ తండ సర్పంచ్ విట్టల్ నాయక్. గోపాల్. ఎం దేవుల ఎం రవి . విద్య ఎం ప్రకాష్ డి గణపతి పి . బాల్య తదితరులు పాల్గొన్నారు..

## ఏడుపాయల జాతరలో తప్పిపోయిన 5ఏళ్ల బాలిక తల్లి చెంతకు:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**

మెదక్ జిల్లా ఆదివారం మహా శివరాత్రి సందర్భంగా తెలంగాణలో ప్రఖ్యాతిగాంచిన ఏడుపాయల జాతరకు భారీ జనాల మధ్యలోభారీ రద్దీ మధ్య ఏడుపాయల వన దుర్గ మాత ఆలయం ప్రాంగణంలో తప్పిపోయిన 5ఏళ్ల బాలికను మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ సురక్షితంగా తల్లి చెంతకు చేర్చారు. ఏడుస్తూ కనిపించిన చిన్నారిని గుర్తించిన అదనపు ఎస్పీ వెంటనే స్పందించి ధైర్యం చెప్పి, వివరాలు సేకరించారు. పోలీసుల సహకారంతో అనౌన్స్‌మెంట్ ద్వారా తల్లిదండ్రులను గుర్తించి బాలికను అప్పగించారు. తన కుమార్తెను చూసి కన్నీటి పర్యంతమైన తల్లి, పోలీసులకు మరియు అదనపు ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంఘటన పోలీసుల అప్రమత్తతతో పాటు మానవీయతను కూడా ప్రతిబింబించింది. జాతరల వంటి రద్దీ ప్రాంతాల్లో చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు.

## ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి.

కొప్పల్ ఉమాసమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు.
నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి.



**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆదివారం కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయంలో స్వయంభు లింగంగా వెలసిన శివలింగానికి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఎమ్మెల్యే నిర్వహించారు.. ఈ సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కొపోలు దేవాలయానికి బీటీ రోడ్డు మంజూరు అయిందని త్వరలోనే బీటీ రహదారి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ బాధ్యులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పరమేశ్వర్ రెడ్డి రాయిని మధు. కోశాధికారి రాజశేఖర్ రెడ్డి ఆలయ కమిటీ బాధ్యతలు ఆయా గ్రామాల సర్పంచులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..



## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు.

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆదివారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పల్ ఉమా సంగమేశ్వర దేవాలయం. గురుపద గుట్ట శివాలయం. గొట్టిముక్కుల ఆత్మలింగేశ్వర స్వామి ఆలయం. టింకటిలోని కాశీ విశ్వేశ్వర దేవాలయం తోపాటు ఆయా గ్రామాలలోనీ దేవాలయాలు భక్తులతో కిటకిటలాదాయి. ఉదయం నుండి భక్తులు ఆయా దేవాలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.. కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయ పరిధిలోని కోనేటిలో భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. కొపోలు జాతర సందర్భంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట నుండి కొప్పల్ వరకు ప్రత్యేక బస్సులు నడిపారు. పెద్ద శంకరంపేట. అల్లాదుర్గం రేగోడు ఎస్సైలు ప్రవీణ్ రెడ్డి శంకర్. పోచయ్య. ఏఎస్ఐలు సంగమేశ్వర్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు చేపట్టారు..